విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట శుక్రవారం 25 జులై 2025 పేజీలు : 8 వెల : 5.00

# భారీ వర్షాల నేపథ్యంలో
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన




ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విఫా తుఫాన్ అవశేషం కావడంతో బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. 7.5కి.మీ వరకు అల్పపీడనం వ్యాపించింది. ఛత్తీస్‌ఘడ్ మీదుగా ద్రోణి, మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. వచ్చే రెండు రోజులు ఏపీ, తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి గరిష్టంగా 60కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.ఇదిలా ఉండగా.. భారీ వర్షాలు కురిస్తాయి కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. నీరు, కరెంటు రెండూ కలిస్తే ప్రమాదం ఉంది. టీవీ, ఫ్రిజ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ప్లగ్‌ని తీసేయండి. లేదంటే విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు వరదలపై అవగాహన ఉండదు. అయితే ఇంట్లోకి వర్షపు నీరు వచ్చే అవకాశం ఉన్నట్లయితే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా మంచిది. ఆహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటిని చూసుకోవాలి. మీరు ఆరోగ్యంగా ఉంటే ఎంతైనా సంపాదించుకోవచ్చు. రోడ్డుపై వర్షం కురుస్తున్నప్పుడు ప్రయాణం ప్రమాదకరం. ఈ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో
## కోడిగుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు కమిటీ



**వేములవాడ , జూలై 24 (మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఏడాదిపాటు కోడి గుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా, జిల్లా విద్యాధికారి, ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు బాధ్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడిగుడ్డు బరువు 45 గ్రాముల నుంచి 52 గ్రాములు ఉండాలని, ప్రతి మాసము రెండుసార్లు సప్లై చేయాలని, నిబంధనల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేసే హక్కులు అందజేస్తామని, కోడిగుడ్ల సరఫరాలో ఆలస్యం చేస్తే పెనాల్టీలు విధిస్తామని కలెక్టర్ తెలిపారు. టెండర్ల విధానం, టెండర్లు ఆహ్వానం, తెరవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఆయా విద్యాలయాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జన్మదినం



**పెబ్బేరు.జూలై24(మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలంలో ఆషాడం అమావాస్య శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జన్మదినం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆషాడం అమావాస్య గురువారం శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జన్మదిన సందర్భంగా పెబ్బేరు పట్టణం పిజెపి క్యాంప్ దగ్గర వెలసిన శ్రీశ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి,సూగురు గ్రామంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, బోనం అలంకరణ, పల్లకి సేవ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది.తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కుంకుమ కంకణాలు చౌడేశ్వరి దేవి ఆలయం దగ్గర భక్తులకు ఇవ్వడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.సాయంత్రం అమ్మవారి ఊరేగింపులో భాగంగా భజన మహిళల కోలాటం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తాదులకు తోగుట వీర క్షత్రియ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూగురు గ్రామ క్షత్రియ సంఘం పెబ్బేరు పిజెపి క్యాంప్ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను కోరారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా లోపెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి లో ఉన్న పనులపై సంబంధిత పంచాయతీరాజ్ ఈఈ , ఆర్ అండ్ బి ఈఈ , డిఈ , ఏఈ లతో డబుల్ బెడ్ రూమ్ ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లో పైప్ లైన్లు , కరెంటు , డ్రైనేజీ , వంటి చిన్న , చిన్న మౌళిక వసతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుశ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదివులో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా చర్యలు




కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ వమేలా సత్పతి విద్యాశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వయసుకు మించిన బ్యాగుల భారం మోస్తున్నారని, గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విధానం ద్వారా బ్యాగుల బరువు తగ్గించాలని సూచించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న అన్ని గదులను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గదుల్లో డైనింగ్ హాల్, గ్రంథాలయం, కంప్యూటర్ గది, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ గది, సైన్స్ ప్రయోగశాల వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత కేంద్రాలకు అదనంగా ఉన్న తరగతి గదులు కేటాయించాలని సూచించారు. జిల్లాలో విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థి విభిన్న రంగాల్లో రాణించేలా చూడాలని తెలిపారు. స్నేహిత, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను నియమించాలని, ఇంగ్లీష్ క్లబ్ ప్రతి స్కూల్లోనూ అమలు చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలను సందర్శించి ల్యాబ్ తీరు పరిశీలించాలని జిల్లా సైన్స్ అధికారిని ఆదేశించారు. పాఠశాలలో విటమిన్ గార్డెన్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వారికి తెలియజేయాలని, బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదివించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ముఖ గుర్తింపు హాజరు శాతం పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది...






**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జులై 24 (మనవార్త)** ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక అన్నారు. గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజం నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు. అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ.3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు , సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, 99టీవీ చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు.సమావేశంలో రంగారెడ్డి జిల్లా డి ఆర్ డి ఏ పిడి శ్రీలత పాల్గొని డి ఆర్ డి ఎ విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీంపాషా, కార్యదర్శి ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా 3 వ మహాసభలను జయప్రదం చేయండి : కుమారి హనుమంతరావు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24 (మన వార్త ప్రతినిధి)** సుజాతనగర్జిఈనెల 26 27వ తేదీన అశ్వరావుపేటలోని శ్రీ కళ్యాణ వేదిక లో జరుగుతున్న భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు పిలుపునిచ్చారుగురువారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబిర్ పాషా రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారుకావున సుజాతనగర్ నుండి 38 మంది ముఖ్య నాయకులు ఈ ప్రాంతం నుండి బయలుదేరి జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు లావుడియా గోపి రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి పాపారావుసిపిఐ నాయకులు పొదిల శ్రీనివాసరావు ముక్కెర మురళి కసనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెంలో రచ్చ రచ్చ ఫ్రాన్స్ చేశారు



**-హరిహర వీరమల్లు బాక్సాఫీస్ బద్దలు కొట్టింది...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 24. జులై ( మన వార్త ప్రతినిధి)** రికార్డులు తిరగ రాస్తుందని ఫాన్స్ అంచనా వేస్తున్నారు కొత్తగూడెం లో.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ అయిన సందర్భంగా ఫ్యాన్స్. రచ్చ రచ్చ చేశారు.. డేవిడ్ అనే అతను. వీర అభిమాని. పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం చేశాడు. సాదిక్ పాషా. ఇతను. కేకు కట్ చేశారు.బాంబులు. పేల్చడం జరిగింది ఫాన్స్ గోల గోల. విజిల్స్. బ్యాండు డప్పులతో.. హంగామా చేస్తున్నారు .కన్నా. ప్రసాద్. లారీ డ్రైవర్ . శేఖర్. రమేష్. లింగేష్.సాంబశివరావు. సారథి. భరత్. కోటేష్. షఫీ. భయ్యా. పవన్. బాబ్జి.ఇంకా చాలామంది ఫాన్స్ పేర్లు గుర్తులేవు పేరుపేరునా విజయవంతంగా చేసినందుకు సినిమాను.. కృతజ్ఞతలు .

## జిహెచ్ఎంసి సిబ్బందికి సేఫ్టీ కిట్ల పంపిణీ..



**మల్కాజ్గిరి జిల్లా జూలై 24 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలో జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న ఎంటమాలజీ వర్కర్లకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు.శ్రద్ధగా సేవలందిస్తున్న ఈ సిబ్బందిని గౌరవిస్తూ, వారి ఆరోగ్యం,భద్రత దృష్టిలో ఉంచుకుని ఈ చర్య చేపట్టారు.ప్రతి కిట్లో 1 తువాల్,36 సంతోర్ సబ్బులు,1 రైన్ కోట్ ,2జతల చేతి దస్తానాలు,6లీటర్ల ప్యారషూట్ ఆయిల్,1క్యాప్,1 జత బీటా షూలు,6 బాటిళ్ల శానిటైజర్,1 ఫేస్ మాస్క్ ఈ కిట్లు మాన్సూన్ కాలంలో పని చేసే సమయంలో ఎంటమాలజీ సిబ్బంది ఆరోగ్యం, రక్షణ కోసం కీలకంగా నిలుస్తాయని, వారి ప్రతిరోజూ చేసే కష్టానికి గుర్తింపుగా ఇవి అందించామని తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ మాట్లాడుతూ,మన నగరం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు వీరు చేస్తున్న కృషి అభినందనీయం.వారి సేవలకు ధన్యవాదంగా ఈ కిట్లను అందజేశారు. వీరి అభ్యున్నతికి మేము ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కొడిమ్యాల:జులై 23 మనవార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల మండలంలో గురువారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో..పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుచూ సంబరాలు జరుపుకున్నారుముఖ్య అతిథులుగా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగొటి కృష్ణారావు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ హాజరై వారు మాట్లాడుతూ.. మంత్రిగా పనిచేసిన సమయంలో హైదరాబాదును అగ్ర గ్రామీలు అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందన్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్,మండల మాజీ సర్పంచులు గరిగంటి మల్లేశం, చెట్టుపల్లి హరేందర్,పిల్లి మల్లేశంచెక్కపెల్లి స్వామి రెడ్డి,హైదర్, మహిపాల్, మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

### రేపటిలోగా రిజర్వేషన్ల ఖరారుకై హైకోర్టు ఆదేశం కేంద్రంలో ఉలుకు పలుకులేని బీసీబిల్లులు

## ఆర్డినెన్స్ కు ఇంకా ఆమోదం తెలుపని గవర్నర్ సర్వత్రా ఉత్కంఠ



**-తమిళనాడులో రిజర్వేషన్ల పెంపు సాధ్యమెలా, తెలంగాణలో అసాధ్యమెలా, బీసీలకు సమన్యాయం వద్దా, పొలాస నరేందర్...**

**వేములవాడ , జూలై 24 (మన వార్త ప్రతినిధి నందు రావు)** బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోధం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోధంకై పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు గత మూడు నెలలనుండి ఉలుకు పలుకు లేకపోవడంతో,ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తెలంగాణ పంతాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285(ఏ)నుసవరించాలని,ఇప్పటి వరకు ఉన్న రిజర్వేషన్ల గరిష్ఠ పరిమితిని ఎత్తివేయాలని,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదంటూ సెక్షన్ 285(ఏ)లో ఉన్న నిబంధనలను సవరించుటకై నిర్ణయం తీసుకొని,ఆర్డినెన్స్ ను రూపొందించి గవర్నర్ ఆమోధంకై పంపించిన ఆర్డినెన్స్ విషయంలో గవర్నర్ ఇంకను ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో సర్వత్ర ఉత్కంఠ నెలకొన్నధని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల జాప్యంతో,పలువురు కోర్టును ఆశ్రయించగా,ఈ నెల 25 లోపున రిజర్వేషన్లు ఖరారు చేయాలని,సెప్టెంబర్ 30 లోపున ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందేనని,రేపటితో కోర్టు విధించిన రిజర్వేషన్ల ఖరారు గడువు ముగిస్తుందని,అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోధంకై పంపిన రిజర్వేషన్ బిల్లులు పెండింగ్లో నే ఉన్నాయని,పంచాయతీ రాజ్ శాఖ చట్టంను సవరణ చేసి గవర్నర్ ఆమోధంకై పంపిన ఆర్డినెన్స్ పెండింగ్లో ఉన్నదనీ,ప్రభుత్వం చట్టబద్ధంగా,శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తుందోనని బీసీ వర్గాలు,సామాజిక వేత్తలు,న్యాయనిపుణులు ఎదిరి చూస్తున్నారని నరేందర్ అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి అసెంబ్లీలో ఏకగ్రీవంగా అంగీకరించిన బీజేపీ నేతలు,పార్లమెంట్లో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం కుదరదని బాహాటంగా తెలుపడం విడ్డూరంగా ఉందని,తమిళనాడులో రిజర్వేషన్ల పెంపు సాధ్యమైనప్పుడు,తెలంగాణలో ఎందుకు సాధ్యపడదని,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు, అఖిలపక్షం నేతలు సమన్వయంతో వ్యవహరించి బీసీ రిజర్వేషన్ల అంశం వివాదాస్పదం కాకుండా,చట్టబద్ధంగా,శాస్త్రీయంగా బిల్లుల ఆమోదం పొందేలా కృషి చేయాలని,లేని యెడల బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందనీ పొలాస నరేందర్ అన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి కనీస వేతనం 26000 చెల్లించాలి



**-కార్మిక శాఖ మంత్రి కి వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23( మన వార్తా ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం ఇచ్చి, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించిన సింగరేణి– ఏ ఐ టి యు సి నాయకులు. గురువారం నాడు హైదరాబాద్ సచివాలయంలో కార్మిక శాఖ మంత్రిని కలసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై చర్చించి వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు.ఈ సందర్భంగాసింగరేణి అన్నీ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26000 లకు తగ్గకుండా నిర్ణయించి అమలు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలి.కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. స్థానిక నిరుద్యోగులకు, నిర్వాసితులకు సింగరేణి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలుకల్పించాలి. హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలనితదితర సమస్యలపైవినతిపత్రంసమర్పించినారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య ,ప్రధాన కార్యదర్శి కే రాజకుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్– ఏఐటియుసి ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, మడ్డి ఎల్లా గౌడ్,రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య అఫ్రోజ్ ఖాన్, కె డబ్ల్యూ కృష్ణ ఫర్, కే ప్రభాకర్, జెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు....



**-షాప్ లైసెన్స్ ఫర్టిలైజర్స్ లైసెన్స్ ల పై ఆరా...**

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**-వైద్య సిబ్బంది పనితీరుపై ఆరా. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** వ్యవసాయానికి కావలసిన ఎరువులను కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం రోజు బీబీనగర్ లో ఉన్న ఫెర్టిలైజర్ షాప్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ఏఓ తో కలిసి ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు. షాప్ లైసెన్స్ , ఫర్టిలైజర్స్ లైసెన్స్ ఉన్నాయా..లేవా అని పరిశీలించారు. షాప్ లో రిజిస్టర్ సరిగా మెయింటెన్ చేస్తున్నారు లేరా అని ఆరా తీశారు. రైతులకు ఏ మందులు కొనుగోలు చేస్తున్నారు అని షాప్ యజమాని అడిగి తెలుసుకున్నారు. రైతులు అడిగినవి ఇస్తున్నారా..మీరు ఏమైనా డిమాండ్ చేసి ఇస్తున్నారా..అని అన్నారు. రైతులకు సరిపోయే యూరియా ఉందా..లేదా..అని అడిగి తెలుసు కున్నారు. గోడౌన్ లో నిల్వ ఉన్న యూరియా స్టాక్ ను పరిశీలించారు. అనంతరం బీబీనగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందరూ వచ్చారా..లేరా..అని ఆరా తీశారు. రోజు ఓపి కి ఎంత మంది వస్తున్నారు అని డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో ప్రతి నెల ఎన్ని డెలివరీ లు అవుతున్నాయ అని అడిగి తెలుసుకొని , డెలివరీల సంఖ్య పెరగాలని అన్నారు. ప్రస్తుతం డెలివరీ కి ఉన్న గర్భిణి మహిళతో ఫోన్ లో మాట్లాడి ప్రతి నెల చెకప్ కి వస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. మెడిసిన్ సమయానికి ఇస్తున్నారా , స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రి లోనే చేస్తున్నారా , బయటికి పంపిస్తున్నారా..అని అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించు కోవాలని , ఆసుపత్రిలో మెరుగైన వైద్యం సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెడిసిన్ అందుబాటులో లేక బయటికి రాశారు అని తీసుకొని వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడి అన్ని మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అసంపూర్తి పనులతో నిలిచి పోయిన ఆసుపత్రి నూతన భవనాన్ని పరిశీలించి వెంటనే మిగిలిన పనులను త్వరగా పూర్తిచేయాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో నూతన ఆసుపత్రి భవనం ప్రారంభించుకొని ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు...




**రామాయంపేటజూలై 24(మన వార్త ప్రతినిధి నరేందర్)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఒక కీలక వ్యక్తిగా, రాష్ట్రం ఏర్పాటయ్యాక బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రిగా ప్రజలకు తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో అవకాశాలు కల్పించిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్ కె దక్కుతుందని బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు, మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం పార్టీ కార్యకర్తలు నాయకులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు, మాజీ మంత్రి కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు ఆ భగవంతుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పిఎస్ చైర్మన్ భాదే చంద్రం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, రామాయంపేట పట్టణ మాజీ సర్పంచ్ ప్రభావతి, రాజేందర్, కన్నాపురం కృష్ణ గౌడ్, అహ్మద్, ఐలయ్య, సుభాష్ రాథోడ్, సురేష్ నాయక్, రాజు యాదవ్, హస్ముద్దీన్, నీల రాజు,స్వామి, విద్యాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ చోరీ చేదించిన పోలీసులు నలుగురు దొంగల అరెస్ట్ చోరీ సొత్తు రికవరీ



**చిన్న శంకరంపేట జూలై 24(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

పది రోజులలో చోరీ కేసును చేదించి, చోరీకి పాల్పడ్డ నిందితుల వద్ద నుండి 13 తులాల బంగారం 950 గ్రాముల వెండితో పాటు లక్ష 24వేల 500 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని, చోరీకి పాల్పడిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు, చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో చిగుల్ల ఎల్లమ్మ మృతి చెందడంతో ఆమెకు సంబంధించిన బంగారు వెండి ఆభరణాలను ఆమె పెద్ద కుమారుడు చిగుళ్ల మల్లయ్య ఇంట్లో ఉంచుకోవడం జరిగింది, 10 రోజుల క్రితం చిగుళ్ల మల్లయ్య ఇంట్లో చోరీ జరగడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు, కేసు నమోదు చేసుకున్న స్థానిక పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు, నేడు ఉదయం పోలీసుల పెట్రో కార్ ను చూసి నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా అక్కడ నుండి పారిపోయేందుకు ప్రయత్నం చేస్తుండగా వారిని వెంబడించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ చేయగా నేరం ఒప్పుకున్నట్లు డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు, కేసును పది రోజులలో చేదించినందుకు చాకచక్యంగా వ్యవహరించిన సిఐ వెంకట రాజా గౌడ్ ఎస్ ఐ నారాయణ గౌడ్ సిబ్బంది రాజశేఖర్, భాస్కర్, లను ఆయన అభినందించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ పది రోజుల క్రితం ఖాజాపూర్ గ్రామంలో చిగుళ్ల మల్లయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనానికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన మహిపాల్, కరుణాకర్, మహేష్, భూపాల్, అనే నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి 13 తులాల బంగారం, 950 గ్రాముల వెండి, 1,24500 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు, దొంగతనానికి పాల్పడిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఎవరి ఇంటిలో చోరీ జరిగిన చోరీకి ఎంత గురైందో అంత మాత్రమే ఫిర్యాదు చేయాలని తప్పుడు సమాచారం ఇస్తే వారిపై కూడా కేసు నమోదు జరుగుతుందని ప్రజలు ఇది తప్పుడు సమాచారం ఇస్తే వారిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని ప్రజలు ఇది గమనించాలని డిఎస్పి తెలిపారు, ఈ కార్యక్రమంలో రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు....



**–హాజరైన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి...**

**–ఆసుపత్రి రోగులకు పండ్లు బ్రేడ్లు పంచిన మాజీ ఎమ్మెల్యే...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మ దినం సందర్భంగా గురువారం రోజు భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ , మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి విచ్చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు , బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు చెప్తూ భువనగిరి నియోజకవర్గానికి 10 సంవత్సరాలు కేటీఆర్ హెచ్ఎండిఏ నిధులను అత్యధికంగా కేటాయించడం జరిగిందని భువనగిరి మున్సిపల్ , పోచంపల్లి మున్సిపల్ లోని అన్ని వార్డులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , సిసి రోడ్లు అలాగే భువనగిరి పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయించాలని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఐటీ రంగంలో ముందు వరుసలో ఉంచారని కెసిఆర్ , కేటీఆర్ ల నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి కేటీఆర్ కి జన్మదిన కానుకగా భువనగిరి నియోజకవర్గం నుండి ఇద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , జనగాం పాండు , బిఆర్ఎస్ పార్టీ పట్టణ , మండల ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి , నాయకులు మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య , నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్ , ఇట్టబోయిన గోపాల్ , అబ్బగాని వెంకటేష్ , కాజా అజిముద్దీన్ , కడారి వినోద్ , కుశంగల రాజు , చెన్న మహేష్ , దిడ్డికాడి భగత్ , తుమ్మల పాండు , కస్తూరి పాండు , కంచి మల్లయ్య , ర్యాకల శ్రీనివాస్ , సుధాకర్ , గాదె శ్రీనివాస్ , కాలేరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..




**–బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో...**

**వేములవాడ , జూలై 24 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కోడె మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు చేసి,అనంతరం కేక్ కట్ చేసి గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేసీఆర్ కిట్లను చెల్మడ లక్ష్మి నరసింహ రావు, ఇంటివద్ద మరియు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు నాయకులు ,మాజీ కౌన్సిలర్లు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మల్యాల, జులై 24(మన వార్త ప్రతినిధి)**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మల్యాలలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మధుసూదనారావు, మండల కో అప్షన్ అజారుద్దీన్, ఎడిపెల్లి అశోక్, గడ్డం మల్లారెడ్డి, రౌత్ రవి, దేవరాజాం, శ్రీలత, అడువల సురేష్, సంఘ సత్యం, బద్దం రాజేశం, దొంతరపు శేఖర్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, స్వామి గౌడ్, పోచమ్మల ప్రవీణ్, కొంక నరసయ్య, బాలే సంజీవ్, మిట్టపల్లి దశరథం, రాజేందర్ కోరుట్ల రవీందర్, రియాజ్, అనిల్ రెడ్డి, అమీర్, సత్య రెడ్డి, మిల్కురి మల్లారెడ్డి, గుర్రం మల్లేశం, పంజాల శ్రీనివాస్, దూడ సురేష్, జేఎస్ గౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్, నగేష్, తిరుపతి గౌడ్, రమేష్, పోచంపెల్లి రాజమల్లు, గుడిసె రవి, కాంతయ్య, అన్నపు తిరుపతి, త్రినాథ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## బనక చర్ల ప్రాజెక్టు పై అవగాహన సదస్సు



**జహీరాబాద్, జులై 24 (మన వార్త):** బిఆర్ఎస్వి జంగ్ సైరెన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బనక చర్ల ప్రాజెక్టు పై అవగాహన సదస్సు నిర్వహించారు. జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జాగృతి డిగ్రి కళాశాల లో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్ ఆద్వర్యంలో స్థానిక విద్యార్థులకు బనక చర్ల ప్రాజెక్టు నిర్మాణం పై జరిగిన అవగాహన సదస్సులో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అక్రమంగా నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణ ప్రభుత్వ యొక్క వైఖరిని కరపత్రాలు పంపిణీ చేసి, కళాశాల కమిటీ వేశారు. వరద జలాలలో తెలంగాణ వాట తేల్చి, అపెక్స్ కౌన్సిల్ అనుమతుల తరువాతే ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వీ సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు కొత్తగొల్ల శ్రీహరి, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు ఓంకార్, ఉపాధ్యక్షులు పరశురాం, నాయకులు అశోక్ రెడ్డి, బండి మోహన్, జెర వికిరణ, శివప్ప, భీమ్ రావ్ , మధు, లవన్, ఇస్మాయిల్ , అహ్మద్, మన్సూర్, ఆకాష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకండి...



**–సమాచారం ఇస్తే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తాము తహసిల్దార్ షేక్ కరీం...**

**నార్సింగి జూలై24(మన వార్తా ప్రతినిధి నరేందర్)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం కోరారు. తన కార్యాలయం లో షేక్ కరీం మీడియా తో మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల శిధిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మండల పరిధి గ్రామాల లో చాలా ఇళ్లు శిధిలావస్థలో ఉన్నాయని, ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు అలాంటి ఇండ్ల స్థితి గతులను తెలుసుకోవాలని ఆదేశించారు. శిధిల మైన ఇళ్లలో ఉన్న వారిని అవకాశం ఉంటే వారి బంధువుల వద్ద, షెల్టర్ కు గానీ లేదా స్థానిక పాఠశాల కు తరలించాలని ఆదేశించారు. గత ఏడాది జప్తి శివునూరు లో ఒక ఇల్లు కూలిపోయే స్థితి లో ఉంటే వారిని వారి బంధువుల ఇంటికి తరలించామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని, పాత ఇండ్ల పై, వాతావరణం వల్ల కూలిన ఇళ్ల ఏమైనా ఉంటే వాటి పై ప్రతి రోజు నివేదికను తహశీల్దార్ కార్యాలయానికి అందించాలని అన్నారు. తమ పరిధిలోని సహాయక చర్యలు తప్పకుండా చేపడతామని అన్నారు. మండల ప్రజలు పారిశుధ్యం పై చొరవ చూపాలని, ఇంటి పరిసరాలలో నీరు, చెత్త నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వానాకాలం లో రోగాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, నీరు నిలువ ఉంటే వాటి వల్ల దోమల వ్యాప్తి చెంది ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఆరోగ్య పరిరక్షణ కొరకు పారిశుధ్యం తో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ షేక్ కరీం కోరారు.

## మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు, సేవాకార్యక్రమాలు



**శేరిలింగంపల్లి, జులై 24 (వాన వార్త ప్రతినిధి)**

గురువారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా పాపిరెడ్డి కాలనీలో గవర్నమెంట్ స్కూల్ లో కేక్ కటింగ్ చేసి అనంతరం విద్యార్థుల కు నోటుబుక్ లు పంపిణీ చేశారు. అనంతరం లింగంపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కేటీఆర్ జన్మదిన సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ కి ప్రజలు బ్రహ్మ రథం పడతారని కాంగ్రెస్ కి ఒక్క సీటు కూడా దక్కకుండా చూసుకుంటామని రామన్న చేసిన మంచి పనులు మా తెలంగాణ ప్రజలు గుర్తుకు పెట్టుకుని తెలంగాణలో ఎక్కడ చూసిన ప్రతి గల్లీలో ప్రియతమ నాయకులు కె.టి.ఆర్ జన్మదిన వేడుకలు చాలా ఘనంగా జరుగుతున్నాయి. దీని అంతటి కారణం మన వర్క్ ఇంపార్టెంట్ రామన్న చేసిన మంచి పనులని మీడియా ముందు మళ్ళీ ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకుంటూ నిండు నూరేళ్లు ప్రజలతో మమేకమై సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాము. ఇందులో ఒక బాధాకరమైన విషయం ఏంటంటే ఓర్వలేని అల్లరి మూకలు ఎక్కడ చూసినా టిఆర్ఎస్ బ్యానర్లు చింపి వేయడం చాలా బాధాకరమైనది తెలియజేస్తున్నాను. జిహెచ్ఎంసి అధికారులు కొందరు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల ఒత్తిడి మీద ఇట్లా బ్యానర్లు చింత వేయడం ఎంతవరకు న్యాయమని నేను ప్రశ్నిస్తున్నాను. ఎన్ని ఆటంకాలు తెచ్చిన ఎన్ని అడ్డంకులు తెచ్చిన ఈ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆపలేరు. మరొకసారి మన రాబోయే కాలంలో కాబోయే సీఎం కల్వకుంట్ల తారక రామారావు కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,వెంకట్ రెడ్డి, స్వామీనాతన, స్వామి, వెంకటేష్ యాదవ్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, మున్నా, నవీన్ గౌడ్,సురేష్, మహేష్, శ్రీశైలం, ప్రవీణ్, అనిత, దివ్య, రమాదేవి, స్వరూప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ..



**–జిల్లా వైద్యాధికారి అల్లే శ్రీనివాసులు...**

**పెబ్బేరు.జూలై24 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వలు, పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు.ఆసుపత్రి పరిధిలో గర్భిణుల వివరాల నమోదు,ఓపీ తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ... ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవటంతో పాటు సిబ్బంది కూడా తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది దీర్ఘకాలిక పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని,సిబ్బంది తీసుకొవాల్సిన పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు. సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని సరైన వైద్యం అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఆరోగ్య కేంద్రంలోని కొత్తగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు.ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలన్నారు. గర్భిణీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ప్రవళిక,పల్లెదవ ఖాణ డాక్టర్ సుధారాణి, హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ,స్వరూప రాణి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,ఫార్మసిస్ట్ కుమారి,స్టాఫ్ నర్సింగ్ కృష్ణ,ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు,ఏఎన్ఎం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## అతిగా యూరియా వాడితే అనర్థమే ...



**–వ్యవసాయ సహాయ సంచాలకులు రాజు నారాయ...**

**రామాయంపేట జూలై 24 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రసాయన ఎరువుల వాడకం తగ్గించే లక్ష్యంగా నత్రజని సంబంధ ఎరువైనటువంటి యూరియా వాడకం తగ్గించే దిశగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పచ్చిరొట్ట పంటల సాగు మరియు వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలపై క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృతంగా వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుంది ముఖ్యంగా సీజన్కు ముందుగానే పచ్చిరొట్ట విత్తనాలు అయినటువంటి జీలుగా విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందించడం జరిగింది రామాయంపేట మండల వ్యాప్తంగా 276.30 క్వింటాళ్ల జీలగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని సుమారుగా 639 మంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని వీరు దాదాపుగా 2274 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది ముఖ్యంగా మోతాదుకు మించి ఎక్కువ యూరియాను వాడడం వల్ల రైతులకు పంటల దిగుబడి పెరుగుతుందని అపోహ పడుతున్న నేపథ్యంలో రైతులకు తక్కువ మోతాదులో యూరియా వాడాల్సిందిగా వ్యవసాయ శాఖ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా ఈరోజు కోనాపూర్ గ్రామంలో అశోక రెడ్డి అనే రైతు యొక్క జీలగ విత్తనం వేసిన క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయవ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ జీలుగా వంటి పచ్చిరొట్ట పంటల వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని ముఖ్యంగా భూసారం పెంపుదల, సేంద్రియ కర్బన పదార్థం పెంపు,సూక్ష్మజీవుల అభివృద్ధి ,సూక్ష్మ పోషకాల లభ్యత ,నేల గుల్లబారటం కలుపు మొక్కల నివారణ, రసాయన ఎరువుల ఖర్చు తగ్గింపు, నీటి నిలుపుదల శక్తి పెంపొందించడం , ముఖ్యంగా యూరియా వాడకం 25 నుంచి 30% వరకు తగ్గింపు, చౌడు భూముల పునరుద్ధరణ ,వంటి ఎన్నో లాభాలు ఉన్నాయి జీలగ పంటను 40 రోజులపాటు పెంచి పూత రాకముందే నేలలో కలియ దున్ని నట్లయితే దాదాపుగా 8 నుంచి 12 టన్నుల జీవపదార్థం నేలలోకి చొప్పించడం ద్వారా నేలలో సమూల మార్పులు జరుగుతాయి ముఖ్యంగా సూక్ష్మజీవులకు వానపాములకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది ,సేంద్రియ కర్బన పదార్థం పెరగడం వల్ల వేసిన పోషకాలు అతి సులువుగా మొక్కల వేర్ల ద్వారా అందడం జరుగుతుంది ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది ముఖ్యంగా జీలుగా పప్పు జాతి పంట కాబట్టి ఇది గాలిలోని నత్రజనిని స్వీకరించి వేరు బుడిపెల ద్వారా నత్రజనినీ స్థిరీకరించడం ద్వారా రైతులు వాడాల్సిన యూరియాలో 25 నుంచి 30 తగ్గించుకోవడం ద్వారా రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చు అదేవిధంగా యూరియా మోతాదును తగ్గించడం ద్వారా మొక్కలలో చీడపీడల సమస్య తక్కువగా ఉంటుంది. అదేవిధంగా పప్పు జాతి పంటలకు వేగంగా పెరిగే లక్షణం ఉండటం వల్ల పంటలలో వచ్చే కలుపు మొక్కలకు కంటే వేగంగా పెరిగి కలుపు మొక్కల యొక్క పెరుగుదలను పరోక్షంగా నియంత్రిస్తుంది , వరి గడ్డి జాతికి చెందిన మొక్క, జీలుగా పప్పు జాతి మొక్క ,గడ్డి జాతి మొక్క నుండి పప్పు జాతి మొక్కలకు పంటల మార్పిడి చేయడం ద్వారా చీడపీడల వృద్ధి తగ్గించే అవకాశం ఉంది కావున రైతులు పచ్చి రొట్ట పంట వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని వీటిని కలియ దున్నడం వలన అనేక దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయి ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలి





**–పోరాటాలతోనే మస్యల పరిష్కారం..**

**–సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లులి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24 (మన వార్తా ప్రతినిధి)**

సుజాతనగర్: సుజాతనగర్ సిపిఎం మండల కమిటి ఆధ్వర్యం లో 2వ రోజు రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాత్రాలతిరుపతిరావు వ్యవహరించగా పార్టీ నిర్మాణం అఖిల భారత మహా సభల నిర్ణయాలపై సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు క్లాస్ బోధించారు. మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 31 వరకు ప్రజా సమస్యలపై గ్రామాల్లో సిపిఎం సమస్యల అధ్యయన యాత్ర ప్రారంభిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా గత సంవత్సర కాలంగా కాలయాపన చేస్తోందని, వర్షాల కారణంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజలు డెంగ్యూ జ్వరాల బారిన పడే అవకాశం ఉందని,ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. రాష్ట్రం అంతటా ఇందిరమ్మ ఇల్లు కొంత ప్రారంభమైనప్పటికీ సుజాత్ నగర్ మండలంలోని రాజకీయ దురుద్దేశంతోటి సుజాతనగర్ మండలం లోని లక్ష్మీదేవిపల్లి, సింగభూపాలెం గ్రామాలను మంత్రుల సంతకాలు కాలేదని కాలయాపనత చేస్తూ గూడు కావలసిన పేదవాడు ఎదురుచూస్తున్న తరుణంలో ఒకపక్క ఇందిరమ్మ ఇల్లు అర్హులైన అందరికీ ఇవ్వకుండా కమిటీల పేరు మీద రాజకీయ జోక్యం పెరిగి అనర్హులకి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినరని చాలామంది అర్హులు రావాల్సిన ఇల్లు రాలేదని,రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని. తక్షణమే ప్రభుత్వం ఎమ్మటే కావాల్సిన అంత యూరియా సప్లై చేయాలని.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇంతవరకు ఇవ్వలేదని 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు జిల్లా ముగ్గురు మంత్రులు మర్చిపోయారని నిరుద్యోగ భృతి మాట నీటి మూటగానే మిగిలిపోయిందని మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళకు 2000 రూపాయలు ఇస్తన్నన్నటువంటి హామీ అమలు కాలేదని గత నాలుగు సంవత్సరాలుగా పెన్షన్లు లేక వృద్ధులు, వితంతువులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి 30 వరకు ప్రజా సమస్యల అధ్యయన యాత్ర ప్రారంభిస్తామని వీటి మీద రానున్న కాలంలో క్షేత్రస్థాయిలో సిపిఎం కార్యకర్తలు అందరూ ప్రజా సమస్యలపై పర్యటనలు అధ్యయాలు చేసి వాటి ఆధారంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేదల పక్షాన పోరాటాలు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ,మండల కార్యదర్శి వీర్ల రమేష్,మండల కమిటీ సభ్యులు బచలకూర శ్రీను, బానోతు కుమారి,నాగచందర్,శ్రీలక్ష్మి,గండమల భాస్కర్, లిక్కి నాగరాజు,చేతుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24 మన వార్తా ప్రతినిధి )**

ఈరోజు చంద్రుగొండ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కెరటం తెలంగాణ ప్రజల ఆశాకిరణం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమారుడి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా జరపడం జరిగింది ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ చంద్రగొండ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సంగుడి రాఘవులు ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాస్ రావు జిల్లా నాయకులు భూపతి రమేష్, సూరా వెంకటేశ్వరరావు, మేడ మోహన్ రావు నల్లమోతు వెంకటనారాయణ చాపలమడుగు రామరాజు కే లో శ్రీనివాస్ వంకాయలపాటి బాబురావు శ్రావణ్,భాషా తదితరులు పాల్గొన్నారు

## స్పెల్ స్క్రీనింగ్ రాత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి....



**–ఉదయం 9 గంటల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి..**

**–సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గ్రామ పాలనా అధికారుల రెండవ స్పెల్ స్క్రీనింగ్ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఈ నెల 27 న జరగబోయే గ్రామ పాలనా అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్ష పై అధికారుల తో , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలోని ( వెన్నెల కాలేజ్ ఆవరణలో గల) భువనగిరి కాలేజీ అఫ్ ఎడ్యుకేషన్ , అనంతారంలో ఈ నెల 27వ తేదీన ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. జీపీఓటి –2025 నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో , వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి , వారి నుంచి దరఖాస్తులను కోరడం జరిగిందని , కావునా ఈ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రభుత్వం చే జారీ చేయబడిన ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు , హాల్ టికెట్ ప్రింట్ తీసుకొని రావాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 9 గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని , తాగునీరు , మూత్ర శాలలు , తదితర మౌలిక వసతులను కల్పించాలని , వైద్య సిబ్బంది సరిపడా మందులతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని , ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష సమయాలలో అదనపు బస్సులు ఏర్పాటు చేసి సమయానికి వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా , ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేర వేయాలని , జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ షాపులు పోలీస్ బందోబస్తుతో మూసి వేయించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలలో అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్ , సంబంధిత అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వాకింగ్ స్టిక్స్ స్టాండ్స్ పంపిణీ




**దేవరకద్ర,జులై24(మన వార్త ప్రతినిధి)**

వనపర్తి జిల్లా కొత్తకోట మండలం భూత్కూర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారులు టీజీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దళిత కుటుంనానికి చెందిన శ్రీను కూతురికి కుట్టు మిషన్ అందజేశారు. అనంతరం,నడవటానికి చేత కానీ వారికి వృద్ధులకు వాకింగ్ స్టిక్స్ స్టాండ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్,రాజవర్ధన్,భరత్, బాలస్వామి,ఈశ్వరయ్య, మోగులన్న,బొజ్జన్న,శేషు అదే విధంగా యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొనారు.


## ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...**

**జిల్లా 24 (మనవార్త ప్రతినిధి)పాల్వంచ జూలై 24 :**రాష్ట్ర ప్రభుత్వం ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తెప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉంటాయో ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

## శనివారం దిశా సర్వసభ్య సమావేశం.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24 (మన వార్తా ప్రతినిధి)**

కొత్తగూడెం జూలై 24 శనివారం 26వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ,జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

## విద్యార్థులకు టై బెల్ట్ ల గురించి ఎనిమిది వేల రూపాయల చెక్కును అందజేసిన




**–స్థానిక కాంగ్రెస్ నాయకుడు అంకన్న గారి వెంకట గౌడ్...**

**చేగుంట జూలై 24 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలం వడియారం లో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు కావాలని ప్రధాన నోపాధ్యాయుడు సిద్ధరాములు కోరగా వడియారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు వెంకట గౌడ్ స్పందించి విద్యార్థుల గురించి తనకు తోచిన సహాయంగా 8000 రూపాయలు చెక్కును ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములుకు అందజేశారు. ఇది సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సిద్ధిరాములు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు టైపులు కావాలని కోరగానే స్పందించిన వెంకట గౌడ్ 8 వేల రూపాయల చెక్కును అందచేయడం జరిగిందని, విద్యార్థుల అవసరాలు తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు, విద్యార్థుల కోసం టై బెల్టులు అడగగానే ఎనిమిది వేల రూపాయల అందజేసిన వెంకట గౌడ్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడితోపాటు,విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం,చిప్ప నారాయణ, దప్పు రాములు, బండారి రాము లు,గుని నర్సింలు, గుని గణేష్, గుని రాములు, బండారి బాలయ్య, చిప్ప రాములు, నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



**తూప్రాన్ జులై 24 (మన వార్త ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్ తండాకు చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. తూప్రాన్ ఎస్ఐ శివానందం వివరాల ప్రకారం మల్కాపూర్ తండాకు చెందిన ధరావత్ శీను (27) లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆర్థిక ఇబ్బందులతో మూడు రోజుల క్రితం గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడి తమ్ముడు శ్రీకాంత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.


## బత్తుల వీరయ్య ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**-సుజాతనగర్ సెంటర్ లో భారీ ర్యాలీ భారీ కేక్ కటింగ్...**
**-భారీ సంఖ్యలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 24 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల సెంటర్ లో కేక్ కటింగ్ అనంతరం బత్తుల వీరయ్య మాట్లాడుతూ మాజి మంత్రి వనమా వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు ఆదేశాల మేరకు ,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు (కే టీ ఆర్) జన్మదిన సందర్భంగ కేకు కట్ చేయటం జరిగిందని అన్నారు తరువాత సుజాతనగర్ సెంటర్ లో భారీ ప్రదర్శనలు చేసి జన్మదినశుభాకాంక్షలు. జరిగిన సభలో మాట్లాడిన నాయకులుతెలంగాణ అభివృద్ధికి అంకితంగా సేవలందించి ప్రజల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేసుకుని, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు కేటీఆర్ మీ దూరదృష్టి, నాయకత్వ నైపుణ్యం, మరియు సమర్థతతో రాష్ట్ర అభివృద్ధికి మీరు అందించిన తోడ్పాటు అమూల్యంమీ నాయకత్వంలో తెలంగాణ ఐటి, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధించగలిగింది.మీ మాటల్లో నిజాయితీ ఉంది, పనిలో నిబద్ధత ఉంది, ప్రజల పట్ల మీ ప్రేమే మీ శక్తి. నీ ప్రేమే నీ శక్తి రేపు రాబోయే కాలంలో మీరు తెలంగాణకి కాబోయే ముఖ్యమంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య బి ఆర్ఎస్ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు పెద్దమల్ల నరేంద్ర ప్రసాద్ శివాలయం గుడి చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి మండల నాయకులు నున్న వెంకన్న కనుకుంట్ల నిర్మల మాలోత్ రాందాస్ చంద్రగిరి కొండలు కసనబోయిన నరసింహారావు ఎం కుమార్ గరిక వెంకటనారాయణ పీట్ల భాస్కర్ గాజుల కృష్ణ అలవాల కార్తీక్ మా చిన్ని శ్రీకాంత్ పురేటి నవీన్ గొలుసుల నరసింహారావు బానోత్ బాలాజీ నాయక్ దొడ్డి రమేష్ గూగులలోతు. సత్యనారాయణ గూని శ్రీనివాసరావు శేషాద్రి కిషోర్ కత్తి బాలకృష్ణ మావిడాల సాంబశివరావు చిట్లూరి సుధీర్ కుమార్ చెల్లి రవి ఇర్ఫాన్ చల్ల నాగేశ్వరరావు ,రామారావు ఉబ్బెనపల్లి నరేందర్ ముక్తేశ్వరరావు సంగాపు ఎస్ఎన్ రావు మండే పూర్ణచంద్రరావు చింతల వీరయ్య కసనబోయిన నరసింహారావు ఓర్సు ఉపేందర్ మక్కాలా నరసింహారావు రాము, ఎస్.కె అహ్మద్ తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకను నిర్వహించినారు

### కార్మికుల సమస్యలను పరిష్కరించేది. ఏఐటీయూసీ నే కుమారి హనుమంతరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24 (మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసుజాతనగర్ నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ కార్మికుల సమస్యల కోసం పోరాడేది ఏఐటీయూసీ అని సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు తెలిపారువివిధ యూనియన్ల నుండి ఏఐటీయూసీ లోకి జామ్లా తండా గ్రామం నుండి సిపిఐ మండల నాయకులు బానోత్ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో 20 మంది తాపీ మేస్త్రీలు కార్మికులు చేరారు నూతనంగా చేరిన వారికి యూనియన్ లోకి ఏఐటీయూసీ కండువా కప్పిఆహ్వానించారుఈ సందర్భంగాహనుమంతరావు మాట్లాడుతూభవన నిర్మాణం కార్మికులు సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసేదిఏఐటీయూసీ మాత్రమే అన్నారు ఎలాంటి కష్టం వచ్చినా నిత్యం మండల నాయకత్వం అందుబాటులో ఉంటామని కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.ఏఐటీయూసీబలోపేతంకోసం కార్మికులంతా.కృషి చేయాలని తెలిపారుఅనంతరం ఏఐటీయూసీ నూతనకమిటీనిఎన్నుకున్నారుకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితిసభ్యులుచిరుమామిళ్లవెంకటేశ్వరరావు భూక్యా దశ్రు సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు కోశాధికారి మూడు గణేష్ ఏఐటీయూసీ సుజాతనగర్ అధ్యక్షులు వీర్ల దుర్గాప్రసాద్ నాయకులు భూక్యశ్రీనుకోమరికృష్ణఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల వెంకటేష్ రాజేష్ గుంజి నాగేశ్వరరావు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల బాధ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



**దేవరకద్ర,జులై24(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనాపురం మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు నూతన జిల్లా పార్టీ కార్యాలయ బిల్డింగ్ ని సందర్శించి,పార్టీ ఆఫీస్ ముందు భాగంలో మొక్కను నాటిన భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకాపు మాధవరెడ్డి,మదనాపురం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్,మండల నాయకులు,అమర్నాథ్ శెట్టి, శ్రీనివాస్ గౌడ్,బంగారు రవి, కరికే నితిన్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా మహా సభలు విజయవంతం



**-సహకరించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి కృతజ్ఞతలు...**
**-జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి...**

**పెబ్బేరు.జులై24(మన వార్త ప్రతినిధి)**
టీయూడబ్ల్యూజే(ఐజేయు ) జిల్లా తృతీయ మహాసభను విజయవంతం చేయడానికి కృషి చేసిన జర్నలిస్ట్ లు అందరికి నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, బి. రాజు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సభ నిర్వహణకు పూర్తి స్థాయిలో సహకారం అందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు. మహా సభలకు సహకరించడం తో పాటు వనపర్తి నియోజక వర్గ జర్నలిస్ట్ లకు వరాలు కురిపించడం సంతోషకరం అని అన్నారు. ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలం తో పాటు, సొంత నిధులతో హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తానని హామీ ఇవ్వడం జర్నలిస్ట్ ల పట్ల తనకున్న అభిమానానికి నిదర్శనమని అన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మేఘా రెడ్డి కి జర్నలిస్ట్ లందరం తోడుగా ఉంటాం అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. విలువలతో కూడిన జర్నలిజం చేస్తామని అన్నారు.సభ విజయవంతానికి కృషి చేసిన జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్ట్ మిత్రులకు, యూనియన్ రాష్ట్ర నాయకులకు, సీనియర్ జర్నలిస్ట్ లకు, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా కార్యవర్గం నిరంతరం జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ద్యారపోగు మన్యం, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, నర్సింహా రాజు, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు విజయ్, బాలరాజు, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ రాజ్, సిలమర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డులో కరీంపేట భజన మండలికి చోటు



**శంకరపట్నం:జూలై26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయ భజన మండలీకి వండర్ బుక్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. వివరాల్లోకి వెళ్తే,, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతిలో బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక భజన కార్యక్రమంలో 50కి పైగా భజన మండలి గ్రూపుల నుండి 1044 మంది పాల్గొని 10 గంటల పాటు నిర్విరామంగా భజన గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయ భజన మండలి సభ్యులు పాల్గొనగా వారి పేర్లు కూడా ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు కాగా బుధవారం రాత్రి కళాభారతిలో స్టేట్ కోఆర్డినేటర్ నరెందర్ గౌడ్ సభ్యులకు పత్రాలను అందించారు.వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కడంతో భజన మండలి సభ్యులను గ్రామస్థులు,మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేశవపట్నం శ్రీ శివకేశవ భజన మండలి, ఎరడపల్లికి చెందిన శ్రీరామానంద భజన మండలి,కన్నాపూర్ శివరామకృష్ణ భజన మండలి సభ్యులకు కూడా ఈ రికార్డులో చోటు దక్కింది.ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీనివాస్,సంబు శ్రీనివాస్,గంపల బాలారాజు, రాసమల్ల శ్రీనివాస్,మెడిశెల్మల శ్రీనివాస్,ఏగుర్ల సంపత్,మెరుగు రాజు,గోపి శ్రీనివాస్,సంబు తిరుపతి,వనపర్తి ప్రశాంత్,మంతెన శ్రీనివాస్,ఆరె వీరయ్య,బొజ్జ లింగస్వామి,ఆడెపు బాలరాజు,సంబు రవి,తీర్థాల మహేష్,ఎనుగుల భీరయ్య తదితరులు ఉన్నారు.

# అలుపెరుగని కలం శ్రామికుడు...



**-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కై పోరాటం...**
**-జర్నలిస్టులకు అండగా నిలుస్తూ సామాజిక సేవలు...**
**-నేడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సయ్యద్ లాయక్ పాషా జన్మదినం...**

**వేములవాడ జూలై 24 ( మన వార్త ప్రతినిధి)** అలుపెరుగని కలం శ్రామికుడు, జర్నలిస్టుల ఆపద్బాంధవుడు మీడియా విలువలు కాపాడుతూ నిత్య,నిరంతరం జర్నలిస్టులకు అండగా నిలుస్తున్న టీయూడబ్ల్యూజే 143 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్లాయక్ పాషా జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుగా పట్టణంలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటి, రోగులకు పండ్ల పంపిణీ చేసి పలు కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం లాయక్ పాషా జన్మదిన వేడుకలు ప్రారంభించనున్నారు. సుదీర్ఘ కాలంగా ప్రింట్ మీడియా రంగంలో పనిచేస్తున్న లాయక్ పాషా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలు, అన్యాయాలపై గళం విప్పాలనే గొప్ప సంకల్పంతో జర్నలిస్టుగా తమ ప్రస్థానం దాదాపు 27 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. 1998లో తన ప్రస్థానాన్ని మొదలు పెట్టి ప్రజాశక్తి, ప్రజాతంత్ర జిల్లా స్టాఫ్ గా, ప్రస్తుతం ఆంధ్రప్రభ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గా కొనసాగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ మన్ననలు పొందారు. 2000 సంవత్సరంలో వేములవాడ జర్నలిస్ట్ యూనియన్ లో అడుగుపెట్టి ప్రెస్ క్లబ్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించారు.ప్రెస్ క్లబ్ కు ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు లాయక్ పాషా ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.అంతేకాకుండా వేములవాడ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన లాయక్ పాషా 2009 నుండి 2014 వరకు అధ్యక్షుడిగా పనిచేసిన గొప్ప అనుభవం ఉంది. అంతకుముందు ప్రెస్ క్లబ్ కోశాధికారి, ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా యూనియన్ లో చురుకైన పాత్రను పోషించారు. ఉత్తమ జర్నలిస్టుగా జర్నలిస్టుగా 27 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో గ్రామీణ ఉత్తమ జర్నలిస్టుగా, ఆంధ్రప్రభ ఉత్తమ జర్నలిస్ట్, ప్రజాశక్తి ప్రజాతంత్ర పత్రికలలో ప్రత్యేక కథనాలు అందించి పలు అవార్డులు అందుకున్నారు. జర్నలిస్టుల సంఘం బలోపేతానికి ఎనలేని కృషిచేసి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా జర్నలిస్టు సమస్యలపై జాతీయ స్థాయిలో పోరాటం చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో వేములవాడ నడిబొడ్డున తోటి జర్నలిస్టులతో కలిసి తెలంగాణ నినాదాన్ని గట్టిగా నినదించిన కలం యోధుడు లాయక్ పాషా.జర్నలిస్ట్ సంఘం సీనియర్ నేత మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణచే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జెండాను ఎగరవేశారు.ఆ తరుణంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నో పదవులు పొంది తెలంగాణ ఉద్యమానికి లాయక్ పాషా ఊపిరి పోశారు.అల్లం నారాయణ మల్లెపల్లి లక్ష్మయ్య,క్రాంతి కుమార్, పల్లె రవికుమార్, రమణన్న అడుగులో అడుగేసి, భుజం భుజం కలిపి తెలంగాణ ఉద్యమంలో సకల జనభేరి, సకల జనుల సమ్మె ,సాగరహారం ,చలో ఢిల్లీ , మాక్ అసెంబ్లీ లతోపాటు ఎన్నో ధర్నాలు,రాస్తారోకోల్లో పాల్గొని లాఠీ దెబ్బలకు గురైన ఘటనలు కో కొల్లలు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఢిల్లీలో జరిగిన చలో ఢిల్లీ కార్యక్రమానికి వేములవాడ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలించి ఢిల్లీలోని గల్లీలలో తమ ఉద్యమ పట్టును నిరూపించుకున్నారు.హైదరాబాద్ పట్టణంలో జరిగిన తెలంగాణ ఉద్యమ సభల పోరాటాలకు కూడా పెద్ద సంఖ్యలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి జర్నలిస్టులను తీసుకెళ్లి తెలంగాణ సాధనలో తనదైన పాత్రను పోషించారు. అటు ఉద్యమ నాయకునిగా పనిచేస్తూనే వేములవాడ జర్నలిస్టుల సంఘానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేసిన ఘనత ఆయనది.సంఘ బలోపేతానికి కృషి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టియుడబ్ల్యూజే 143 సంఘ నేత, మాజీ ప్రెస్ ప్రెస్ అకాడమీ అధ్యక్షులు అల్లం నారాయణచే నడుస్తున్న సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేసి జిల్లాలోనే ఎంతోమంది జర్నలిస్టులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున యూనియన్ సభ్యత్వం చేయించడంలో కీలక పాత్ర పోషించారు.. ప్రస్తుతం వివిధ సంఘాలతో పోల్చుకుంటే 143లో పెద్ద మొత్తంలో జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడంతో రాష్ట్రస్థాయిలో లాయక్ పాషాకు మంచి పేరు వచ్చింది.జర్నలిస్టుల సంక్షేమానికి కృషి వేములవాడలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర స్థాయి సమావేశాలను నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం,వారి సంక్షేమం కోసం ఆనాటి నుండి నేటి వరకు సేవలు అందిస్తూనే ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ప్రభుత్వ పరంగా ఆదుకోవడంలో లాయక్ పాషా ముందుండి పెద్దన్న లాగా వ్యవహరిస్తున్నారు. వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ద్వారా నగదును అందించడంతోపాటు వారి కుటుంబ సభ్యులకుపెన్షన్ అందించడంలో కృషిచేస్తున్నారు. జయహెూ లాయక్ భాయ్.. జనమ్ దిన్ ముబారక్ భాయ్...

# వీడిన హత్య కేసు మిస్టరీ...



**-48 గంటల్లో నిందితుల గుర్తింపు...**
**-చాకచక్యంగా వ్యవహరించిన తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి...**
**-హత్య కేసు వివరాలను వెల్లడించిన -తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్...**

**తూప్రాన్ జులై 24 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** రెండు రోజుల క్రితం శివంపేట మండలం మగ్దూంపూర్ శివారులో హత్యకు గురైన మహమ్మద్ సాబిల్( 21)హత్య కేసు మిస్టరీని 48 గంటల్లో పోలీసులు చేదించారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ బోరబండ కు చెందిన మహమ్మద్ సాబిల్ వృత్తిరీత్యా పెయింటింగ్ పనులు చేస్తుంటాడు, అక్కడే మహమ్మద్ అప్సర్ కార్ డెల్టింగ్ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో అప్సర్ చిన్నాన్న కూతురుని సాబిల్ ప్రేమించి నెలరోజుల క్రితం ఇంటి నుంచి పారిపోయారు. అమ్మాయి మైనర్ కావడంతో తల్లిదండ్రులు అల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మైనార్టీ తీరిన తర్వాత పెళ్లి జరిపిస్తామనే ఒప్పందంతో ఇరు కుటుంబాలు ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. కాగా సాబిల్ తిరిగి అప్సర్ కి ఫోన్ చేసి మీ చిన్నాన్న కూతురితో పెండ్లి జరిపించాలని లేనిచో ఇద్దరం కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియా, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లో పెడతానని బెదిరింపులకు పాల్పడ్డట్టు డీఎస్పీ తెలిపారు. ఎలాగైనా సాబిల్ ను అంతమొందించాలనే ప్లాన్ తో ఈనెల 21న మాట్లాడదామని చెప్పి సాబిల్ ను అప్సర్ బోరబండకు రప్పించాడు. అలాగే తన స్నేహితుడైన సారోల్ల సంతోష్ తో కలిసి ముగ్గురు కారులో మద్యం సేవిస్తూ మేడ్చల్ మీదుగా తూప్రాన్, నర్సాపూర్ రోడ్ లో ఉన్న మక్దుంపూర్ గ్రామ శివారుకు చేరుకున్నారు. ఫోన్లో ఉన్న చిన్నాన్న కూతురు ఫోటోలను డిలీట్ చేయమని పలుమార్లు చెప్పిన సాబిల్ డిలీట్ చేయకపోవడంతో మద్యం మత్తులో ఉన్న అప్సర్, సంతోష్ లు సాబిల్ ను మొహంపై బండరాయితో మోది విచక్షణారహితంగా చంపినట్లు తమ విచారణలో నిందితులు ఒప్పుకున్నట్లు డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. నిందితుల వద్ద నుండి షిఫ్ట్ కారు, రెండు స్మార్ట్ ఫోన్లు, మృతుడి బట్టలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. హత్యకు పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. 48 గంటల్లో హత్య కేసు మిస్టరీని చేదించిన సిఐ రంగాకృష్ణ, ఎస్సై మధుకర్ రెడ్డి, ఐడి పార్టీ సిబ్బందిని ఈ సందర్భంగా డిఎస్పీ అభినందించారు. రివార్డుల కోసం ఎస్పీ కార్యాలయానికి పంపనున్నట్లు డిఎస్పి తెలిపారు.


# కేంద్రప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి..



**-ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు కూడా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే...**
**-మండల కార్యశాలలో ఎన్నికల ప్రభారి గుజ్జ శ్రీనివాస్...**


**శంకరపట్నం:జూలై24(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని,ప్రస్తుత ఇదిరమ్మ ఇండ్ల బిల్లులు కూడా కేంద్ర నిధులతోనే చెల్లిస్తున్నారని బీజేపి మండల ఎన్నికల ప్రభారి గుజ్జ శ్రీనివాస్ అన్నారు.స్థానిక వివిఎస్ఆర్ గార్డెన్లో బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ స్థానిక ఎన్నికల మండల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.గ్రామాల్లో వైకుంఠదామాలు,సెగ్రేషన్ షెడ్లు,నర్సరీల నిర్వహణ, గ్రామ పంచాయతీల నిర్వహణతో పాటు ఇటీవల గ్రామాలలో వేసిన సీసీ రోడ్లు సైతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించారని,ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరి అయిన నిధులు మాత్రమే లబ్ధిదారులకు చెల్లిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారదర్పంతో విర్రవీగుతున్నారు తప్ప గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,, మండలంలో ఎమ్మెల్యే మాట వారి నాయకులే పట్టించుకోవడంలేదని, ఎమ్మెల్యే ఒకటి చెప్తే ఇక్కడి నాయకులు మరొకటి చేస్తున్నారని,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాబోయే స్థానిక ఎన్నికలకు బీజేపీ నాయకులు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, నాయకులు దొంగల రాములు దాసారపు నరేందర్,మందాడి జగ్గారెడ్డి,కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్,బిజిలి సారయ్య,పెసరి వీరార్జున్, సంపత్ రావు వివిధ మండల మోర్చా అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జీలు,బూత్ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాస్యం టీం ఆధ్వర్యంలో కేటీర్ జన్మదిన వేడుకలు




**హనుమకొండ జులై 24(మనవార్త ప్రతినిధి):**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ పిలుపు మేరకు టీమ్ డి ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా దుగ్గింపుడి రంజిత్ రెడ్డి సహకారంతో పేద విద్యార్థుల సంవత్సర స్కూల్ ఫీజులు చెల్లించి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.టీం డి సభ్యులు ఆర్కే నరేందర్ మాట్లాడుతూ... మాజీ మంత్రి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ. ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ రానున్న రోజుల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని కేటీఆర్ సేవలు తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని, రానున్న రోజుల్లో ప్రజలకు ముందుండి తమ సమస్యలను నెరవేర్చుతారని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు, టీం డి సభ్యులు ఆర్కే.నరేంద్ర, అభిలాష్, సృజన్, రాకేష్ యాదవ్, కృష్ణ, రంజిత్, రూపేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల మల్లయ్య చికిత్స నిమిత్తం 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు...



**నిజాంపేట జూలై 24 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల మల్లయ్య,కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఈ మేరకు గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల రమేష్,చేతుల మీదుగా బాధితుని కుమారుడు సురేష్,కు ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య చికిత్స కోసం ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు బొమ్మన శ్రీనివాస్, యాదవ రెడ్డి, రెడ్డి యాదగిరి, జంగి యాదగిరి, జంగి శ్రీనివాస్,పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై వినతి పత్రం అందజేత



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 24 :** శ్రీరంగాపురం మండల టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యా రంగాల సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి పిలుపుమేరకు మండల డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కురుమన్న మాట్లాడుతూ విద్యారంగంలోని వివిధ సమస్యల పరిష్కారం తక్షణమే పరిష్కరించాలని వారు కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తిమ్మప్ప, మండల ఉపాధ్యక్షులు రమేష్,మండల కోశాధికారి శ్రావణ్ కుమార్,ఉపాధ్యాయులు నాగరాజు,ఆంజనేయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ హెడ్మా సత్యం ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**కల్వకుర్తి. జులై 24. మన వార్తా ప్రతినిధి**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మ దినం సందర్భంగా గురువారం రోజు కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ హెడ్మాసత్యం విచ్చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా హెడ్మా సత్యం మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని రాబోవు రోజుల్లో తెలంగాణకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణను మరింత అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గానికి 10 సంవత్సర కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి మున్సిపల్ లోని అన్ని వార్డులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , సిసి రోడ్లు అలాగే కల్వకుర్తి పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఐటీ రంగంలో ముందు వరుసలో ఉంచారనికెసిఆర్కేటీఆర్ ల నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి కేటీఆర్ కి జన్మదిన కానుకగా కల్వకుర్తి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ భారీ గెలుపు ను కానుకగా ఇద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత గా ఉండాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**
**-ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**హనుమకొండ జిల్లా జులై 24(మనవార్త ప్రతినిధి):**హాస్టల్ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తరగతులు సందర్శన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా తమకు మరికొన్ని పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందని విద్యార్థులు చెప్పడంతో వెంటనే పాఠ్య పుస్తకాలు అందించాలని ఎంఈవో ను ఆదేశించారు.మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు.స్టోర్ రూంలో ఉన్న నిత్యావసరాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు.భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో సరిపోను నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కూరగాయలను ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు తాజాగా,వేడిగా, రుచికరంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం ను ఆదేశించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ, దామెర ఎంపీడీవో కల్పన,ఏటిడివో రూపాదేవి,ఏవో నాగ సాగర్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, వార్డెన్ శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోసం ఢిల్లీలో ప్రయత్నాలు జరుపుతున్న తెలంగాణ పార్లమెంటరీ

# బృందంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ జులై 24(మనవార్త ప్రతినిధి ):**బీసీ రిజర్వేషన్ బిల్లుకు దేశవ్యాప్తంగా మద్దతును సమీకరించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీలో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో,ఇండియా కూటమి మిత్రపక్షాల ఎంపీల మద్దతును పొందేందుకు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్కు ముందు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ని, పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలతో కలిసి తెలంగాణ ఎంపీల బృందంతో కలసి వరంగల్ పార్లమెంట్ నసభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు.బీసీ సమాజానికి న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లుపై పార్లమెంటులో సహకారం అందించాలని వారు కేంద్ర నేతలను విజ్ఞప్తి చేశారు.

## ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన..




**జమ్మికుంట, జులై 24( మన వార్త ప్రతినిధి):**
మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో చైతన్య ఇనిస్ట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులుభవ్య, హిమశ్రీ,రేవతి,స్నేహిత,హర్షిత,రాజేశ్వరి, అక్షయ,మనీషా ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు.ప్రాంతీయంగా లభించే వనరులతో వ్యవసాయ చేయటం వల్ల అధిక పంట అధిక దిగుబడి ఉంటుందని తెలిపారు. హానికర రసాయనిక ఎరువులు పురుగుల మందులు వాడటం వలన నేల సాంద్రత దెబ్బతింటుందని సూచించారు.ప్రకృతి వ్యవసాయం తో కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమములో రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గమ్మ సన్నిధిలో బిఆరెస్వి అధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మెదక్ జూలై 24 (మన వార్త ప్రతినిధి (శ్రీనివాస్)**
పాపన్నపేట మండలంశ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని బి ఆర్ ఎస్వీ నాయకులు గంజి నవీన్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజి నవీన్ మాట్లాడుతూ జననేత ప్రజా నాయకులు తండ్రి తగ్గ నాయకులు అభిమానా నాయకులు రామన్న అంటే నేను ఉన్నాను అనే నాయకుడు మా నాయకుడికి బిఅరెస్వి కార్యకర్తల తరపున కెటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనం మెచ్చిన నాయకుడు జనం కోసం పరితపించే జన బాంధవుడు బంగారు తెలంగాణ సాధకుడు అమ్మవారి ఆశీస్సులతో కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. తెలంగాణ రథసారథి అయిన కెసిఆర్..తెలంగాణ భవిష్యత్తును కోరిన కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ , బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ పైన ఉండాలని తెలంగాణ రైతులకు అండగా ఉండే నాయకుడు మన కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలనీ కోరారు.మాజీ మంత్రి కేటీఆర్ ఆయురారోగ్యాతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.పాడిపంటలు బాగా పండాలి,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి కృప ఎల్ల వేలల తెలంగాణ ప్రజలకు ఉండాలని కోరుకున్నారు.

## జైనూరు లో తుడుందెబ్బ నూతన కమిటీ



**జైనూర్ జూలై 24 ( మన వార్త )** ప్రతినిధి మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా కమిటీ ఆదేశాలనుసారంగా నేడు కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ కుమార్ అధ్యక్షతన ఎన్నిక నిర్వహించడం జరిగింది. ప్రజాభిప్రాయాల సేకరణ ద్వారానే మండల అధ్యక్షుడిగా మధురాజ్ మడావి, ప్రధాన కార్యదర్శిగా ఆత్రం అర్జున్, తుమ్రం దీలిప్ కుమార్ లను ఎన్నిక చేయడం జరిగింది.నూతన మండల అధ్యక్షులు మధురాజ్ మడావి మాట్లాడుతూ..ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జైనూర్ మండలంలో తుడుం మోగించి తుడుందెబ్బ కమిటీని కొత్త శిఖరాలకు తీసుకెళ్తానని మాట ఇస్తున్నానీ పేర్కొన్నారు.ఇక నుండి, మనమందరం కలిసి పనిచేసి, తుడుందెబ్బ కమిటీని బలోపేతం చేద్దామని, అందరి సూచనలు, సలహాలు పాటిస్తూ, మన తుడుందెబ్బ కమిటీ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాననీ ఆయన అన్నారు.ముఖ్యంగా, మన తుడుందెబ్బ కమిటీ లోని ప్రతి ఒక్కరి అవసరాలను తీర్చడానికి, అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి నా వంతు కృషి చేస్తాననీ, మీ అందరి సహకారంతో, మన తుడుందెబ్బ కమిటీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నానీ పేర్కొన్నారు. ఈ కమిటీ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా ఆడ అమృత్ రావ్ మరియు మండల కార్యవర్గం సభ్యుల ఎన్నిక జరిగింది. ఈ కమిటీ సమావేశంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక చందన్ షావ్, కొట్నాక దౌలత్ రావ్, జుగ్నకా ధర్మేందర్, మడావి నగేష్, మేశ్రం నగేష్, కోడపా రాజు, మరప లక్ష్మణ్ తదితులు పాల్గొన్నారు.

## గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వార్షికోత్సవం



**గజ్వేల్ జూలై 24, మన వార్త**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వార్షికోత్సవంలో భాగంగా గురువారం హాస్పటల్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా అందరికీ అందుబాటులో ఉండేలా, తక్కువ ఖర్చుతో అత్యున్నత నాణ్యత గల ఆరోగ్య సంరక్షణను అందించాలనే లక్ష్యాన్ని మేము ప్రారంభించి రేండు సంవత్సరాలు అయ్యింది.ఈ మిషన్ యొక్క ముడవ సంవత్సరంలోకి మేము అడుగుపెడుతున్న సందర్భంగా, మాపై విశ్వాసం విశ్వాసం మాకు ప్రధాన చోదక శక్తిగా ఉన్న మా రోగులందరికీ మేము ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటున్నాము.ఈ దైవిక మిషన్‌లో మాతో చేతులు కలిపిన మా వైద్యులందరికీ మేము వినయంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము.ఈ పరివర్తన మరియు వృద్ధిలో భాగమైన మా సిబ్బంది, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరికీ మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ముడవ సంవత్సరంలో, అత్యంత శ్రద్ధ మరియు కరుణతో, ఆరోగ్య సంరక్షణలో అత

## కేయూ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**బీఆర్ఎస్వి అధ్యక్షులు...**
**బైరపాక ప్రశాంత్...**
**కేయు జులై 24(మనవార్త ప్రతినిధి):**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన మొక్కలు నాటి గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా యూనివర్సిటీ లైబ్రరీ ఆవరణలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, ఇంచార్జీ జట్టి రాజేందర్ రాజేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారూ అంతేకాకుండా కేటీఆర్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడే నాయకుడని, నేటి యువతరానికి ఆదర్శ నాయకుడని,గతంలో ఐటీ రంగాన్ని మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగా దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని, హైదరాబాద్ ఐటీ రంగాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపును తీసుకొచ్చారని,కెసిఆర్ నాయకత్వంలో కొత్త ఇన్నోవేషన్ కు నాంది శ్రీకారం చుట్టారని, ఐటీ రంగంలో తెలంగాణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకు కృషి చేశారని, వారి జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ వినూత్నమైన రీతిలో నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తున్నారని,ఎంతోమంది విద్యార్థులను చదివిస్తున్నారని, ప్రపంచ స్థాయిలో కేటీఆర్ కి గుర్తింపు ఉందని,ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక యూనివర్సిటీ లు వర్తగా కేటీఆర్ ను ఆహ్వానిస్తున్నాయని, వారి నాయకత్వం నేటితరం యువతకు అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలమాకుల కొమురయ్య,అర్బన్, రూరల్ కోఆర్డినేటర్స్ ఆరూరి రంజిత్, లంక రాజగోపాల్,గంద్ర కోట రాజేష్ యాదవ్, పోచంపల్లి రఘుపతి,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి,కందికొండ తిరుపతి,యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్,రాసురి రాజేష్,చిర్ర ప్రకాష్ గౌడ్, అక్షిత్ ,మహేష్ ముదసిరి,పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ సూచన మేరకు...**
**ఎల్కతుర్తి జూలై 24( మన వార్త ప్రతినిధి )**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిని చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువాలా సతీష్, గ్రామ యూత్ అధ్యక్షులు అడ్డూరి నవీన్ వారి ఆధ్వర్యంలో చింతలపల్లి లో కేటీఆర్ జన్మదిన వేడుకలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తురీ స్వామి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి దుగ్యాని సమ్మయ్య వెంకటేష్ యాదవ్ వేముల సమ్మయ్య చెవుల కొమురయ్య సాతూరి చంద్రమౌళి ఇరువాళ సతీష్ ఎంకే యాదవ్ కోరే రాజ్ కుమార్ హింగే భాస్కర్ రాజా శ్రీనివాస్ రెడ్డి మాధవరావు దూలం సుధాకర్ ప్రసాద్ యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్ ఊట్కూరి కార్తీక్, అడ్డూరి నవీన్, అడ్డూరి అనిల్,అడ్డూరి ప్రశాంత్, మైస పవన్,పాటి భగవాన్ గౌడ్ అంబల కార్తిక్ ఆర్కె రాజ్ కుమార్ అనిల్ రవి మహిళా నాయకులు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్



**కల్వకుర్తి.జులై 24 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ రికార్డులు తనిఖీనాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్. ఐపీఎస్. ఈ రోజు ఉదయం సుమారుగా పదకొండు గంటలసమయంలో నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఎవరికీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.తనిఖీ లలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డులనుపరిశీలించడంజరిగింది.ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ రిజిస్టర్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషన్ లను నమోదు చేస్తున్నారా లేదా రోజుకి ఎన్ని పిటిషన్ లు వస్తున్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని రిసెప్షన్ మహిళా కానిస్టేబుల్ మహాలక్ష్మి అడిగి తెలుసుకొని తగు సూచనలు ఇవ్వడం జరిగింది.తదుపరి పోలీస్ స్టేషన్ లాక్ అప్ రూమ్ ని పరిశీలించడం జరిగింది.. లాకప్ రూమ్ ని ఏవిదంగా నిర్వహిస్తున్నారని డ్యూటీ లో వున్న హెడ్ కానిస్టేబుల్ ని అడిగి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.పోలీస్ స్టేషన్ లోని ఏ.ఎస్.ఐ.లతో మాట్లాడుతూ సరిగ్గా పేరున్న బ్యాచ్ మరియు యూనిఫామ్ సరిగ్గా వేసుకొని డ్యూటీకి రావాలని యూనిఫామ్ లేనందున వారికీ ఏ.ఎస్.ఐ.లను హెచ్చరించడం జరిగింది.డ్యూటీ లో వున్న ప్రతి ఒక్కరు యూనిఫామ్ ని సరిగ్గాసరియైనవిధంగానిబంధనలకు అనుగుణంగా ధరించాలని చెప్పడం జరిగింది.మళ్ళీ ఇలాంటి తప్పులు పునరావృతం అయితే క్రమశిక్షణ చర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు.తదుపరి సీ.ఐ. నాగార్జున,డి.ఎస్.పి. వెంకట్ రెడ్డి తో మాట్లాడుతూ ఇటీవల జరిగిన దొంగతనాల ఇన్వెస్టిగేషన్ ఎంత వరకువచ్చిందిఅనితెలుసుకున్నారు. కల్వకుర్తి పట్టణం లో జరిగిన దొంగతనాలను చేధించి, దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ ముమ్మరంచేయాలనీసూచించారు.మరియు పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు లేకుండా చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలనిసూచించారు.కల్వకుర్తి పట్టణం శరవేగం గా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఇందులో కాలనీ లు పెరుగుతుండడం తో కొన్ని కాలనీలు దూరంగా ఉండి జనసంచారం తక్కువగా వున్న ప్రాంతాలలో తప్పకుండ ఆయా కాలనీ ప్రజలు,కాలనీ సంఘాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నాయకులను వేధిస్తే తగిన గుణపాఠం తథ్యం..



**-లి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్...**
**జమ్మికుంట, జులై 24( మన వార్త ప్రతినిధి):**
ఎమ్మెల్సీ టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గ లో గురువారం పర్యటించారు.పీసీసీ ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజూరాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు గురువారం జమ్మికుంట పుర పరిధిలో ని కొత్తపల్లిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను వేధిస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి స్వయంగా నియోజకవర్గానికి ఏమీచేయలేకపోయినా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపూర్ లో ప్రజలకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందిస్తే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల కాలం పూర్తి అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చు అని ఎద్దేవ చేశారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని కారుకు ఉన్న నాలుగు చక్రాలను నలుగురు పీక్కు పోయారని కారు డ్రైవర్ ఫామ్ హౌస్ లో పన్నాడని ఇకనైనా కౌశిక్ రెడ్డి ఇతర పార్టీల గురించి మాట్లాడడం మానేసి తన పార్టీలో ఉన్న పరేషాన్ పట్టించుకోవాలని సూచించారు.ఇకనైనా టిఆర్ఎస్ పార్టీ బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లపై స్పందించకుంటే కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలోని బీసీలు రాళ్లతో కొట్టి తరిమేసే పరిస్థితి వస్తుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ యెగెలుస్తుందని ,పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులతో కలిసి గెలిపించుకునే బాధ్యత మాదే అని అన్నారు.అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా, నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని, చెప్పారు. చుట్టూ 100 గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే జమ్మికుంట ప్రభుత్వా ఆస్పత్రి అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని ,ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానన్నారు .వ్యాపార కేంద్రమైన జమ్మికుంట నుండి హైదరాబాదుకు లోగడ నిత్యం బస్సులు నడిచేవని వాటిని కూడా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి బస్సుల పునరుద్ధరణకు చొరవ చూపిస్తానని ,బస్సులు ప్రారంభమైన మొదటి రోజు తానే స్వయంగా హైదరాబాద్ నుండి జమ్మికుంటకు బస్సులో ప్రయాణిస్తానని జమ్మికుంట ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుకాల వీరేశలింగం ,పొనగంటి మల్లయ్య ,ఎగ్గని శ్రీనివాస్ ,ఎర్రబెల్లి రాజేశ్వరరావుల, పొనగంటి రవీందర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారు మీరైనా మా రోడ్లను బాగు చేయండి..



**ఇల్లంతకుంట, జూలై 24 (మన వార్త ప్రతినిధి):** గత ఎమ్మెల్యే పట్టించుకోలేదు..స్థానిక ఎమ్మెల్యే అయిన మీరైనా మా రోడ్లు బాగు చేయండి.అంటూ మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలోని రహదారులను సమస్యలను ఎత్తిచూపుతన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎగుర్ల శ్రీనివాస్ గురువారం సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు.అతను తన ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం,ఇల్లంతకుంట మండలంలోని అనేక గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా నశించి పోయాయి,ఇటీవల కురిసిన వర్షాల వల్ల రహదారులు గుంతలతో నిండిపోయి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా పెద్దలింగాపూర్ నుండి ఆంతగిరి పోచమ్మ ఆలయం వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అయి గుంతలతో నిండిపోగా,చిన్న వర్షానికే నీటి నిల్వలు ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారిందన్నారు.ముఖ్యంగా పలు గ్రామాల నుండి అనంతారంరహీంఖాన్ పేట, రహీంఖాన్ పేటవేల్జిపూర్సిరిసిల్ల,ఇల్లంతకుంటవెంకట్రావుపల్లె, నాగిరెడ్డిపల్లెమండల కేంద్రనికి,సిరికొండ–దాచారం తదితర గ్రామాల రహదారులు కూడా మండల కేంద్రానికి వెళ్లే రహదారులు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని పేరుకొన్నారు.ఈ మార్గాల్లో నిత్యం వందలాది మంది విద్యార్థులు,వైద్యం కొరకు మండల ఆసుపత్రికి వెళ్తున్న ప్రజలు,సాధారణ ప్రజలు, ప్రయాణిస్తుంటారు.గుంతలు,మట్టిబారిన రహదారుల వలన ఏ క్షణంలోనైనా ప్రమాదాలు జరుగే పరిస్థితి ఉంది.అయినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలు మార్లు విన్నపాలు చేసిన కూడ స్పందించలేదు,కనీసం ఇప్పుడున్న ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి తక్షణమే చొరవ తీసుకొని రోడ్లు రహదారుల మరమ్మత్తులు చేయాలని ఎగుర్ల శ్రీనివాస్ కోరారు.

## అకస్మిక తనిఖీలు నిర్వహించిన అదనపు కలెక్టర్..



**–నేలపై కూర్చుండి విద్యార్థులతో కలిసి భోజనం...**

**శంకరవట్నం:జూలై 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అకస్మిక తనిఖీలు నిర్వహించారు. కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుండి భోజనం చేశారు.మెనూ ప్రకారం భోజనం అల్పాహారం అందిస్తున్నారా? అని విద్యార్థులను ప్రశ్నించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో భోజనం రుచిగా ఉందని ఇలాగే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వంట మనుషులకు సూచించారు. అంతకుముందు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తరగతి గదిలోకి వెళ్లి ప్రశ్నలు వేసి విద్యార్థులతో సమాధానం రాబట్టారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని టీచర్లకు సూచించారు.విద్యార్థులు సైతం సబ్జెక్టు ఉంటే టీచర్లను అడిగినివృత్తి చేసుకోవాలని అన్నారు.మూత్రశాలలు హాస్టల్ సందర్శించి విద్యార్థులను ఉపాధ్యాయులతో మాట్లాడారు..మూత్రశాలలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అమ్మాయిల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలనీ ఏఎన్ఎం కు ఆదేశించారు.చిన్నచిన్న పొరపాటులను సరి చేసుకోవాలన్నారు.అనంతరం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనికి చేశారు.ఓపి రిజిస్టర్ మందుల గది ల్యాబ్ పేషెంట్ వార్డున్ పరిశీలించి రోగులతో మాట్లాడారు. అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ సురేష్,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఎంపీఓ ప్రభాకర్, వైద్యాధికారి శ్రావణ్ కుమార్, ఏపీవో శారద,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతి వేడుకలు..



**జమ్మికుంట, జూలై 24( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని,వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య,వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



**ఇల్లంతకుంట జులై 24 (మనవార్త ప్రతినిధి)**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం కెసిఆర్ కిట్లు పంపిణీ చేసి మండల కేంద్రంలోని రాజరాజేశ్వర గార్డెన్ లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మేన్ సిద్దం వేణు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లె నర్సింహరెడ్డి,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి,ప్యాక్స్ చైర్మేన్ రొండ్ల తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా చెరుకు రాజిరెడ్డి,గొడుగు తిరుపతి,ఉడుతల వెంకటేశం,కేవీ ఎన్ రెడ్డి,తూటి పర్శరాములు,గొడిశెల జితెందర్ గౌడ్,ఒగ్గు నర్సయ్య,తడ్కపెల్లి భూమయ్య,ఎండ్ర చందన్ కూనబొయిన రఘు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూతనివ్వడమే సియా ఫౌండేషన్ లక్ష్యం చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్



**జులై 24. మన వార్త ప్రతినిధి**

నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడమే సియా ఫౌండేషన్ లక్ష్యమని సమాజ సేవలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ పిలుపునిచ్చారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండల కేంద్ర నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ రసూల్ కూతురు సయ్యద్ సమీరా గత ఏడాది 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణతతో పాస్ అయింది.పై చదువులు చదివించడానికి సయ్యద్ సమీరా తల్లి వద్ద ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది.. విషయం తెలుసుకున్న ఆమనగల్లు పట్టణ ముస్లీం మైనార్టీ నాయకులు నిరుపేద విద్యార్థిని పైచదువులకు ఆర్థిక చేయూతనివ్వాలని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజీయా మక్బూల్ కు సంప్రదించగా ఆయన ఈ విషయం సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ కు తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ సమీరాకు ఇంటర్ మొదటిసంవత్సరంలో 30 వేల రూపాయల చెక్కు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయడానికి మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మాజీ కౌన్సిలర్ నాజీయా నివాసంలో 50వేల రూపాయల చెక్కును కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సమక్షంలో సమీరాకు అందజేశారు.ఈ సందర్భంగా సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమ అభివృద్ధితో పాటు విద్యా వైద్య సేవలే లక్ష్యంగా సియా ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా వైద్య చదువు పూర్తి చేసేంతవరకు పూర్తి చదువు ఖర్చులు సియా ఫౌండేషన్ యే భరిస్తుందని ఆయన తెలిపారు.సమాజంలో నిరుపేద ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్,ముస్లీం మైనార్టీ నాయకులు అయ్యుబ్ ఖాన్,ఇంతియాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి,జహంగీర్, ఏజాస్,హఫీజ్,లతో పాటు విద్యార్థిని తల్లి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన..



**జమ్మికుంట, జులై 24( మన వార్త ప్రతినిధి):**

ఎమ్మెల్సీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ హుజరాబాద్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలోని కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల కాలంలో శుభకార్యాలకు హాజరుకాని కుటుంబ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి సానుభూతిని తెలిపారు. ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బండి మల్లేష్ మండలంలోని,గ్రామంలోని సమస్యలను వెంకట్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లా మంత్రుల, జిల్లా అధికారులతో మాట్లాడి గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని. శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమోహన్, శ్యామ్ సుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా..



**–జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా (మన వార్త ప్రతినిధి)బీ**

సామాజిక మాధ్యమాల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టేల,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా చేసుకొని పోస్టులు పెట్టె వారిపై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారిపై,ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టె వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సామాజికమధ్యమల్లో(ట్విటర్,ఫేస్‌బుక్,వాట్సాప్,ఇతర సోషల్ మీడియా.)వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని,సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ విభాగం(సోషల్ మీడియా ట్రాకింగ్ కాల్)ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుందని,జిల్లాలో సోషల్ మీడియా విభాగం ద్వారా సోషల్ మీడియా పోస్టులపై 24/7 నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని ఈసందర్భంగా హెచ్చరించారు.సామాజిక మధ్యమల్లో మతవిద్వేషాలు,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారి సమాచారం సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ 8712537826 నంబర్ కి మెసేజ్ రూపంలో పంపగలరు.

## మరణానంతరం జీవించి ఉండడమే శరీర దానం




**–కాల్చుడు,పూడ్చుడు కన్నా మరో ఇద్దరికీ కంటి చూపు,వైద్య విద్యార్థులకు పరిశోధన కు ఉపయోగ పడుదాం...**

**వరంగల్ జూలై 24(మనవార్త ప్రతినిధి):**మరణానంతరం కూడా జీవించేందుకు అవకాశం ఉన్న ఏకైక మార్గం అవయవ దానం అని 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత అన్నారు.దేశాయిపేటలో స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ, తెలంగాణ నేత్ర, అవయవ,శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పాలడుగుల సురేందర్,నిర్మల మరణానంతరం వారి అవయవాలు నేత్రాలు శరీరం దానం చేసేందుకు ఆమోదం తెలుపుతూ విల్లింగ్ పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కవిత మాట్లాడుతూ బ్రతికినంత కాలం ప్రజల్లో ఉండి మరణానంతరం ఉపయోగపడే మన అవయవాలు, శరీరం,నేత్రాలు వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం చూపు లేని వారి కోసం పనికొచ్చే వాటిని కాల్చడం వల్ల, పూడ్చడం వల్ల మానవ సమాజానికి ఏ విధమైన లాభం లేదని అటువంటి గొప్ప కార్యం సమాజానికి పనికొచ్చే విధంగా ఉపయోగపడడం దీనిని ముందస్తుగా వైద్య కళాశాలకు అసోసియేషన్ వారికి తెలియజేయడం చాలా గొప్ప విషయమని దీనిని ప్రతి ఒక్కరూ అనుసరిస్తే భవిష్యత్ తరాలు వైద్యం పట్ల ఎక్కువ పరిశోధనలు చేసి బ్రతికున్న వారికి వైద్యం అందించే అవకాశాలుంటాయని అన్నారు.తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ మరణానంతరం కుటుంబ సభ్యుల సహకారంతో పార్థివదేహాన్ని వైద్య కళాశాలకు అందించేందుకు సమాచారం అందిస్తే తామే తీసుకెళ్తామని దీనికి అందరూ సహకరించాలని అప్పుడే వైద్య పరిశోధనలో కొత్త మార్పులు తీసుకురాగలుగుతామని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పాలడుగుల సురేందర్,నిర్మల మాట్లాడుతూ సమాజానికి పనికొచ్చే అవయవాలు వృధా చేయడం కన్నా మరో నలుగురికి కంటిచూపు ఇవ్వడం అవయవాలు పనికి రావడం శుభ పరిణామం అని దీంట్లో మరణానంతరం భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా కే టీ ఆర్ పుట్టినరోజు వేడుకలు...




**జమ్మికుంట, జులై 24( మన వార్త ప్రతినిధి):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో తెలంగాణలో ఐటీ రంగంలో ముందుకు తీసుకువెళ్లి అనేక పరిశ్రమలు స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించిన ఘనత కేటీఆర్ కె దక్కుతుందన్నారు. కేసీఆర్ లాంటి సమర్థవంతమైన నాయకుడి వారసత్వాన్ని పుణికి పంచుకున్న కేటీఆర్ అంతే సమర్థవంతంగా రాష్ట్రంలో పనిచేస్తున్నారన్నారు. 2029లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోదించాలని వారి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజి చైర్మెన్ రాజేశ్వరరావు, కే డీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్,సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్,పలువురు మాజీ కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com